## జాగ్రత్తలు పాటిద్దాం.. పతంగులు ఎగురేసుకుందాం : ఎస్

ఝరాసంగం, జనవరి 14, ప్రభాతవార్త : సరదాలు తెచ్చే సంక్రాంతి పండగను ప్రతి ఒక్కరు ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకోవాలని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. సంక్రాంతి పండగను పురష్కరించుకుని చిన్నా పెద్ద, ఆడ మగ తేడా లేకుండా పతంగులు ఎగరేయడం సర్వసాధారణం, పతంగులు గాల్లో ఎగిరాడుతుండగా ఎగిరేసి వ్యక్తితో పాటు గాలిపటాన్ని చూస్తున్న వ్యక్తులు సైతం మైమరి ఉంటారన్నది జగమెరిగిన సత్యం. ఇంటి దాబాలపై నుంచి పతంగులు ఎగరేస్తూ ఉంటారు, అయితే దాబాపై చుట్టూ రక్షణ గోడ ఉన్నది లేని పరిశీలించి పతంగులు ఎగురేయాలని పేర్కొన్నారు. రక్షణ గోడలు లేని దాబాలపై పతంగులు ఎగరేయకపోవడమే ఉత్తమమని సూచించారు. భూమిపై పతంగులు ఎగురేసే టప్పుడు, పతంగులు తెగిపోయిన సందర్భాల్లో ఆ గాలిపటాన్ని పట్టుకునేందుకు ముందు వెనుక చూసుకోకుండా పరగెత్తడం చూస్తూ ఉంటాము. పతంగి తెగిపోయిన సందర్భాల్లో ఆ పతంగి కోసం ఉరికాడకుండా మరో పతంగి తెచ్చుకుని ఎగరేసుకోవాలని సూచించారు. చిన్నారులు పతంగులు ఎగురేసుకునేందుకు వెళ్లే ముందు ఇంటి పెద్దలు తగ జాగ్రత్తలు సూచిస్తూ పంపాలని సూచించారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు : మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, జనవరి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడానికి రూ.10 కోట్ల 94 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో యేండ్లుగా మట్టి రోడ్లుగా ఉన్న పలు గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అక్కెనపల్లి నుంచి సిద్దన్నపేట వరకు రూ. 4 కోట్ల 40 లక్షలు, మగ్దుమ్‌పూర్ నుంచి వెంకటాపూర్ నుంచి అప్పలాయచెరువు వరకు రూ.2 కోట్ల 88 లక్షల నిధులు మంజూరు వచ్చినట్లు వివరించారు. నాగరాజుపల్లి నుంచి ఖానాపూర్ వయా గుండామాచిరెడ్డిపల్లికి రూ. 1 కోటి 93 లక్షలు, అక్కెనపల్లి మోడల్ స్కూల్ నుంచి సీతారాంపల్లి వరకు రూ. కోటి 33 లక్షలు, అర్‌అండ్‌బి రోడ్ హుస్నాబాద్ రోడ్డు పక్కన ఉన్న శ్మసన వాటిక నుంచి పాలమాకుల వరకు రూ.39 లక్షల చొప్పున మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చడానికి నిధులు మంజూరు వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.


కుక్కకాటుకు గురైన బాలికను ఆస్పత్రికి తరలిస్తున్న తల్లిదండ్రుల దృశ్యం

## బాలికను కాటేసిన కుక్క.. పరిస్థితి విషమం
### ఆస్పత్రికి తరలింపు

**కంది, జనవరి 14, ప్రభాతవార్త:** తోటివారితో కలిసి ఆటలాడుకుంటున్న బాలికపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన శనివారం ఉదయం మండలంలోని కవలంపేట గ్రామంలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం...గ్రామానికి చెందిన రజిత, సాయిలు దంపతులు పెద్ద కుమార్తె లక్ష్మి (5) తోటి స్నేహితులతో కలిసి గ్రామంలోని పాఠశాల సమీపంలో ఆటలాడుకుంటోంది. అకస్మాత్తుగా అక్కడికి చేరుకున్న ఓ కుక్క బాలికపై దాడి చేసిన తీవ్రంగా గాయపర్చింది. విషయాన్ని గమనించిన అక్కడి వారు వెంటనే 108కు, బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా తీవ్రంగా గాయాలకు గురైన బాలికను 108లో కుటుంబ సభ్యులు బాలికలను జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మాతా శిశుసంరక్షణ కేంద్రం బాధ్యుల సూచన మేరకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలికను ఆస్పత్రికి తరలించడంతో ప్రత్యేక చొరవ చూపిన 108 సిబ్బంది ఇఎంటి చిరంజీవి, ఫైలట్ ఆనంద్‌లను స్థానికులు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఆరోగ్యం
### మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్


సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**కంది, జనవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది పట్టణానికి చెందిన 18 మంది బాధిత కుటుంబ సభ్యులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అందచేశారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో చింత ప్రభాకర్ బాధితులకు చెక్కులు అందచేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ భారత దేశంలోనే బాధితులకు ఎల్ఓసిలు అందచేయడంలో తెలంగాణ ముందంజలో ఉందని గుర్తు చేశారు. పేదలు మెరుగైన కార్పోరేట్ వైద్యం అందుకునేందుకు ఎల్ఓసి ఎంతగానో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి, అభివృద్ధి చేస్తున్న కృషి మరే రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు మనోహర్ గౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చక్రపాణి, నాయకులు మధుసూదన్, నర్సింలు, చర్యల ప్రభాకర్, కౌన్సిలర్లు శ్రీకాంత్, విష్ణు, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం
### మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ మల్లికార్జున్

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడానికి మంత్రి హరీష్‌రావు క్రీడారంగాన్ని అన్ని రకలుగా అభివృద్ధి చేస్తున్నారని పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ కడవెర్గు రాజనర్సు, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని ముర్షిద్‌గడ్డకు చెందిన ఇమ్రాన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న టీ 10 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం అయన క్రికెట్ స్టేడియంలో ప్రారంభించి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ప్రతి క్రీడకు సంబంధించిన మైదానాలు ఏర్పాటు చేయడం జరిగిందని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అకాంక్షించారు. క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. అనంతరం టిస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. స్టార్ క్రికెట్ క్లబ్ హీరా 11వ జట్టు పోటీ పడగా 12 పరుగులతో స్టార్ క్రికెట్ క్లబ్ విజయం సాధించింది. కార్యక్రమంలో బిఅర్ఎస్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.డి. ఫక్రొద్దీన్, నిర్వాహకులు ఖాజా, ఎజాస్, అదిల్, అబ్దుల్, అజం, డేవిడ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : రాధాకిషన్

**తొగుట, జనవరి 14, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని అరోగ్య కేంద్రంలో శనివారం ఈనెల 18 నుంచి నిర్వహించ తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ రాధాకిషన్ తెలిపారు. శనివారం అయన అధ్వర్యంలో ట్రయల్ నిర్వహించారు. ఈనెల 18న తొగుట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం కింద కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సైతం కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా అందజే యడం జరుగుతుందన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భార్గవి, సూపర్‌వైజర్ స్వామి, ఎఎన్ఎం రజనీ, అనురాధా,సంతోష, అశ కార్యకర్తలు కవిత, లావణ్య, మహేశ్వ రీ, పుష్పలత, డిఈఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం పోరాడిన
# నాయకుడు గోనయ్య

### విగ్రహావిష్కరణ సభలో మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

**శివ్వంపేట, జనవరి14 ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకరవ్గంలో అందరిలో మెదిలిన నేత, పేద ప్రజల కోసం నిరంతరం పోరాడి బడుగు బలహీన వర్గాల నాయకుడు స్వర్గీయ కాముని గోనయ్య అని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాకిటి సునితా లక్ష్మారెడ్డిలు అన్నారు. శనివారం దివంగత నేత స్వర్గీయ కాముని గోనయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా శివ్వంపేట మండలంలోని గోమారం గ్రామంలో గోనయ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గోమారం సర్పంచి లావణ్య మాధవరెడ్డి అధ్యక్షతన కాముని గోనయ్య కూమారులు కాముని శ్రీనివాస్, కాముని బాలకృష్ణ, కాముని అనిల్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ కాముని గోనయ్య మృదు స్వభావి అని, కష్టకాలంలో ఉంటే సలహాలు అందించిన నేత అని కొనియాడారు. అప్పటి శివ్వంపేట మండల అధ్యక్షులుగా స్వర్గీయ వాకిటి రామచంద్రారెడ్డి శిష్యుడిగా ఉండి ఉప ముఖ్య మంత్రి చౌటి జగన్నాథరావు దృష్టికి ప్రజా సమస్యలను తీసుకెళ్లి అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్న వ్యక్తి కాముని గోనయ్య ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముక్కుసూటి తనంతో మాట్లాడే కాముని గోనయ్య గ్రామాభివృద్ధికే కాకుండా పేద ప్రజల కోసం అహర్నిషలు పోరాడిన నాయకుడని ఆమె అన్నారు. ఆయన చేసిన సేవలకు గాను గ్రామంలో కాముని గోనయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఆయన కుమారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ బోర్డు కమీషన్ చైర్మన్ ఉమ్మనగారి దేవేందర్‌రెడ్డి, శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు


మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి

రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కేహెచ్‌ఆర్ ట్రస్టు చైర్మన్ కల్లూరి హనుమంతరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పిల్లుట్ల నర్సింహారెడ్డి, మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు పి. సుధీర్‌రెడ్డి, ఆరె కటికె సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోగికర్ సుధాకర్, గంగపుత్ర సంఘం ప్రదేశ్ అధ్యక్షులు మల్లయ్య, కార్యదిర్శ బాలయ్య, నాయకులు వాకిటి హనుమంత్‌రెడ్డి, పెద్దపట్లోరి బుచ్చిరెడ్డి, సర్పంచులు గొల్ల చంద్రకళ శ్రీశైలం యాదవ్, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల భారతి భిక్షపతి, చెన్నా నాయక్, రంగీల ఆంజనేయులు, నాయకులు జంగం విజయ వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్‌గౌడ్, కాముని నాగేష్, చెరుకుపల్లి నర్సింహారెడ్డి, వంజరి కొండల్, రంగ సురేష్‌గౌడ్, రామచంద్రంగౌడ్, సూర్యం చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులపై అక్రమ కేసులు బనాయించడం తగదు

### -ధరణితో భూస్వాములకు లబ్ధి
### -రియల్టర్లకే వత్తాసు పలుకుతున్న పోలీసులు
### -టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి

**పెద్దశంకరంపేట, జనవరి14 ప్రభాతతవార్త:** రాఘవన్ తండాకు చెందిన గిరిజనులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం తగదని టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని రాఘవన్ తండా వాసులతో మాట్లాడి సమస్య అడిగి తెలుసుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. 55, 56 సర్వే నెంబర్లలో గల 4 ఎకరాల 36 గుంటల భూమిని గిరిజనులు 1955 సంవ త్సరం నుండి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నా రు. వీరికి 2007వ సంవత్సరం ప్రొటెన్షియల్ యాక్ట్ ప్రకారం ఈ భూమిపై హక్కులు వచ్చాయని తెలిపారు. ఇదే భూమిని 2020వ సంవత్సరం అప్పటి తహశీల్దార్ రికార్డులను తారుమారు చేసి వేరే వ్యక్తిపై అక్రమ రిజిస్ట్రేషన్ చేశారన్నారు. ఇప్పుడు ఈ భూమి విలువ పెరగడంతో దీనిపై రియల్టర్ల కన్ను పడిందన్నారు. ఈ భూమి చుట్టుప్రక్కల ఉన్నవారికి నోటీసులు ఇవ్వకుండా అధికారులు సర్వే ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. గిరిజనులను వేధించి రియల్టర్లు ఎలాగైనా సరే ఈ భూమిని దక్కించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి న్యాయ పోరాటం చేస్తుందని తెలిపారు.


విలేకరులతో మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవ్‌రెడ్డి

పోలీసులు కూడా రియల్టర్లకు వత్తాసు పలుకుతూ గిరిజనులపై అక్రమ కేసులు పెట్టడం ఎంత వరు సమంజసమని నిలదీశారు. గతంలో కూడా రాణి శంకరమ్మ భూములను మూడు తరాలుగా అనుభవిస్తున్నవారికి కాకుండా రాజకీయ ఒత్తిళ్లతో రియల్టర్లు దక్కించుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్ వల్ల భూస్వాములకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. గిరిజనుల హక్కులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుభాష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దానంపల్లి నారాయణగౌడ్, ఎంపీటీసీ రాజు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ దాచ సంగమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణించాలి

### సేవారత్న రాష్ట్ర అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్

**మర్కుక్, జనవరి 14 (ప్రభాతవార్త):** గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించినప్పుడే గ్రామానికి, జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని సేవా రత్న రాష్ట్ర అవార్డు గ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ అన్నారు. మండల పరిధిలోని పాములపర్తిలో మేకల కనకయ్యముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు శనివారం ప్రథమ బహుమతి బాల్‌రాజ్, ద్వితీయ బహుమతి ప్రభాకర్ జట్లకు రూ.3,500లతో పాటు మెమొంటోలు, వాలీబాల్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు అన్ని రంగాలతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, తమవంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి రత్న రాష్ట్ర అవార్డు గ్రహీత రాగుల రాజు, స్థానిక సర్పంచ్ తిరుమల్‌రెడ్డి, ఉపసర్పంచ్ పద్మనర్సింలు, జగదేవ్‌పూర్ మండల ముదిరాజ్ సంఘం కోశాధికారి కొంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రొయ్యల కర్ణాకర్, పిట్టల నర్సింలు, యూత్ విభాగం ప్రధాన కార్యదర్శులు బాలకిషన్,


గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేస్తున్న బిసి రత్న, సేవారత్న అవార్డు గ్రహీతలు

పరమేశ్వర్, నాయకులు శ్రీకాంత్, దాసు, నర్సింలు, భరత్, బాలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాల ముగ్గుల పోటీలు


మహిళలకు బహుమతులను అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి14 ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 24వ వార్డు కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం బ్రాహ్మణ వీధిలో నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలు అట్టహాసంగా జరిగాయి. ఈ ముగ్గుల పోటీలకు విశేష స్పందన వచ్చింది. ఉదయమే మహిళలు, యువతులు భారీ సంఖ్యలో మైదానానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ముగ్గుల పోటీల్లో రంగురంగుల ముగ్గులు వేశారు. ఒక్కక్కరు పోటాపోటీగా వేసిన ముగ్గులు ముచ్చట గొలిపాయి. రకరకాల రంగులతో వేసిన చుక్కల ముగ్గులు నేలపైన హరివిల్లును తలపించాయి. ఇందులో ముఖ్యంగా చుక్కల ముగ్గులు, ప్రకృతి పరమైనవి, సందేశాలు ఇచ్చేవి తదితర ముగ్గులను పరిగణలోకి తీసుకుని ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ హాజరై మాట్లాడారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. తెలుగు వారి సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు మహిళలందరినీ ఇలా ఒకే వేదికపైకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఇప్పటికే వార్డు అభివృద్ధికి 50 లక్షల రూపాయలు మంజూరు చేశామని, మునుముందు తమ వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన మహిళలతో పాటు పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా మెట్టపల్లి సవితారాణి, ఉమారాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు
### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యు లంతా కలిసి అనందంగా జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని అకాంక్షించారు. సీఎం కెసిఅర్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు సక్రమంగా అందుతున్నాయన్నారు. రైతుల ఇంటా నిత్యం కొత్త కాంతులు చూడలన్నదే సిఎం కెసిఅర్, బిఅర్ఎస్ లక్ష్యమన్నారు. ఈ పండుగతో ప్రజలందరికీ శుభం కలగాలన్నారు.

## 23వ పాత పంటల జాతర షురూ
### -జ్యోతి వెలిగించి ప్రారంభించిన సైంటిస్ సంజనరెడ్డి


పాత పంటల జాతరను జ్యోతి వెలిగించి ప్రరంభిస్తున్న దృశ్యం

**జహీరాబాద్ (మొగుడంపల్లి), జనవరి 14, ప్రభాతవార్త:** దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ రోజున ప్రారంభం అయ్యే పాత పంటల జాతర శనివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని జంగార్‌బౌలి తండాలో అట్టహాసంగా ప్రారంభం అయింది. జాతకు ముఖ్య అతిథిగా హాజరైన హైద్రాబాద్ ఇండియన్ ఇన్‌స్టూట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసర్చ్ (ఐఐఎంర్) ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి సంజనరెడ్డి జ్యోతి వెలిగిస్తుండగా మమిళా రైతులు చిరుధాన్యాలపై పాటలు ఆలపిస్తుండగా జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిడిఎస్ డైరెక్టర్ పివి సతీష్ మాట్లాడుతూ పాత పంటల జాతరను గత 23 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నామని, పాత పంటనే రేపటి సమస్యల పరిష్కారానికి మార్గం అని గుర్తించి 2023 సంవత్సరం అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారితో జీవవైవిధ్య రైతులైన జంగార్‌బౌలి తండాకు చెందిన శ్రీమతి చౌహాన్ సుధాబాయి, లచ్చునాయక్ తండాకు చెందిన జ్యోతిబాయి, న్యాల్కల్ మండలం శంశల్లాపూర్‌కు చెందిన కింది దొడ్డి మరియమ్మ, గొడిగార్‌పల్లికి చెందిన బ్యాగరి రంగమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ రామ్‌శెట్టి, తండా వాసులతో పాటు పరిసర గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటపల్లిలో సంక్రాంతి సంబరాల్లో ఎడ్లపందెలు


విజతకు చెక్కును అందిస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, జనవరి14, ప్రభాతవార్త** తెలంగాణ నుండి విభజిత ఆంధ్ర ప్రాంతంలో సంక్రాంతి సంబరాలు మిన్నంటి నిర్వహించుకుంటున్న నేపథ్యంలో తెలంగాణలోని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రాంతంలోని అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో ఎడ్లపందెలు జోరుగా గ్రామసర్పంచ్ గద్దల రమేష్ నిర్వహించారు. ఇదే ఒరవడతో వచ్చేఏట 2024లో సైతం నిర్వహిస్తామని గద్దల రమేష్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో చౌటపల్లి గ్రామం నుండి మోత్కులపల్లి వరకు నిర్వహించి ఎడ్లపందాల్లో పాల్గొన వారు అక్కడి నుండి తిరిగి చౌటపల్లి గ్రామానికి చేరేలా నిబంధనలు విధించారు. శనివారం నాటి ఎడ్ల పందాల పోటీల్లో విజేతలకు నగదు బహుమతులను అందచేసారు. పోటీల్లో విజేతలుగా ప్రథమ బహుమతిని ఆవుల రాజయ్యను5వేలు వరించగా ద్వితీయబహుమతిని గెంటే రాజయ్య3వేలు, తృతీయబహుమతి గంటల బాలయ్య 2వేలు. నాలుగవ బహుమతిని పులికాశి మైసయ్యలు వేయి రూపాయలు అందుకున్నారు. కార్యమ్రంలో ఉపసర్పంచ్ కొత్తకొండ పోశెట్టి, వార్డుసభ్యులు పత్తిపాక లావణ్యత్రిమూర్తి, ఆవుల పద్మకొమురయ్య, ఇల్లందుల లావణ్యరమేష్, చుంచు రజితరాజ్‌కుమార్, చుంచు మహేష్, ఆవుల చినవెంకటయ్య, పులికాషి రమేష్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తాళు యంత్రం తరలించేదెప్పుడు..?

**బెజ్జంకి, జనవరి 14, ప్రభాతవార్త :** ఎండకు ఎండుతూ రాత్రి వేళల్లో మంచుకు తడుస్తూ నిర్వాహకుల అలసత్వంతో నిరుపయోగంగా వరి తాళు యంత్రం. మండలంలోని దాచారం గ్రామంలో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూరై, కొనుగోలు కేంద్రాన్ని మూసి వేసి నెలపైనే గడుస్తున్న ఇప్పటీ వరకు ధాన్యం తాళు పట్టే యంత్రాన్ని మాత్రం తరలించకుండా గాలికి వదిలేశారు. పగటి సమయంలో ఎండకు ఎండుతూ, రాత్రి సమయంలో మంచుకు తడుస్తూ దర్శనమిస్తున్న పట్టించుకునే నాథుడు లేడు. గ్రామానికి దూరంలో ఉండడంతో ఎవరైన తాళు యంత్రాన్ని దొంగిలించే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఐకెపి నిర్వాహకులు, సంబంధిత అధికారులు స ్పందించి వెంటనే తాళు యంత్రాన్ని అణువైన ప్రదేశానికి తరలించాలని ప్రజలు కోరుతున్నారు.


నిరుపయోగంగా వదిలేసిన తాళు యంత్రం

# నగరంలో న్యూజిలాండ్ జట్టు

**18న ఉప్పల్ స్టేడియంలో వన్డే మ్యాచ్‌కు ప్రాక్టీస్ షురూ**



హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త : నగరంలోని ఉప్పల్ స్టేడియంలో మరోసారి అంతర్జాతీయ మ్యాచ్‌కు వేదికగా మారింది. ఈనెల 18న ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య తొలి వన్డే జరగనుంది. నాలుగేళ్ల తర్వాత అంతర్జాతీయ వన్డే మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియం వేదిక కానుండడంతో ఫ్యాన్స్ ఈ మ్యాచ్‌ను చూసేందుకు ఆత్రుతంగా ఉన్నారు. ఇప్పటికే న్యూజిలాండ్ జట్టు నగరానికి చేరుకుంది. తాజ్ కృష్ణ హోటల్లో బస చేసింది. కివీస్ టీం ఆదివారం నుంచి మూడు రోజుల పాటు ప్రాక్టిస్ చేయనుంది. ప్రస్తుతం శ్రీలంకతో వన్డేలు ఆడుతున్న టీమిండియా ఈనెల 16న హైదరాబాద్‌కు రానుంది. ఆదివారం శ్రీలంకతో చివరి వన్డే ఆడనుంది. కాగా ఉప్పల్‌లో జరిగే భారత్-న్యూజిలాండ్ వన్డే మ్యాచ్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో టికెట్లను విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకున్న వారు ఈ నెల 15 నుండి 18 వరకు ఎల్బీస్టేడియం, గచ్చిబౌలి స్టేడియంలో ఉదయం 10 నుండి 3 గంటల వరకు ఫిజికల్ టికెట్ల ను కలెక్ట్ చేసుకోవాలని హెచ్‌సిఏ సూచించింది. మ్యాచ్‌కి రావడానికి ఫిజికల్ టికెట్ తప్పనిసరని చెప్పింది. బ్లాక్‌టికెట్ అమ్మకాలు జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని, పార్కింగ్ ఇబ్బందులు కూడా లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించింది.

## సినీ సంగీత దర్శకుడు కోటి సాలూరికి సినారె స్వర్ణకంకణం

రవీంద్రభారతి, జనవరి 14 ప్రభాతవార్త : విశ్వవిఖ్యాత కవి, రచయిత డా. సి.నారాయణరెడ్డి రచయితగా సినీరంగ ప్రవేశంచేసి 61 సంవత్సరాలు పూర్తిచేసుకున్న శుభసందర్భంగా ప్రఖ్యాత సినీసంగీత దర్శకుడు సాలూరి కోటికి సినారె ఆళ్ల స్వర్ణకం కణం బహూకరణ కార్యక్రమంలో 17 మంగళవారం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహిస్తున్న వంశీ ఆర్ట్ థియేటర్స్ అధినేత కళాబ్రహ్మ వంశీరామ రాజు పత్రికా విలేక రులకు తెలిపారు. అమెరికాకు చెందిన డా. ఆళ్ల శ్రీనివాసరెడ్డి సినారె పేరుమీద స్వర్ణ కంకణం నెలకొల్పారని, ఆనాటి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న తెలం గాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఆళ్ల శ్రీనివాసరెడ్డి, తోటకూర ప్రసా ద్, సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, కోదండరామిరెడ్డి, బి.గోపాల్, వి.రాంబాబు, లక్ష్మీ తుమ్మల తదితరులతో కలిసి సాలూరు కోటిని ఘనంగా సత్కరించి స్వర్ణకంకణ ధారణ కావిస్తారని వివరించారు.

## ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే సాయన్న

కంటోన్మెంట్,జనవరి 14 ప్రభాతవార్త: ప్రజలు ఎల్లప్పుడు సఖసంతో షాలతో ఆరోగ్యంగా జీవించాలని, మహిళలు అన్నిరంగాల్లో ఎదిగేం దుకు తగిన ప్రోత్సాహాన్ని అందించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. సంక్రాం తి పర్వది నాన్ని పురస్కరించుకొని శనివారం మారేడ్‌పల్లిలోని షెనాయ్ జిహెచ్‌ఎంసి ప్లేగ్రౌండ్‌లో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొని విజేతలకు ఎమ్మెల్యే సాయన్న చేతుల మీదుగా నగదు, ప్రోత్సాహక బహుమతులు సాయన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్.శ్రీనివాస్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ కో-అప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, మాజీ బోర్డు సభ్యురాలు నళిని కిరణ్, బిఆర్ఎస్ నాయకులు పిట్ల నాగేశ్, పనస సంతోష్, తేజ్‌పాల్, దాసరి కర్ణకుమార్, బత్తుల నారాయణ, భాస్కర్ ముదిరాజ్, జోడి బ్రదర్స్, నివేదిత, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన పి.సరిత వాల్మీకి నగర్ 15 వేలు, ద్వితీయ బహుమతి హిమబింధుకు రూ.6 వేలు (4వ వార్డురామ్ నగర్), తృతీయ బహుమతి సౌందర్య రూ.5 వేలు బోయిన్‌పల్లి, 4వ బహుమతి అంజలికి రూ.3 వేలు మారేడ్‌పల్లిలతో పాటు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికి ఎమ్మెల్యే సొంత నిధులతో బహుమతులు ప్రధానం చేశారు.

## ముంగిళ్ల ముందు రంగురంగుల ముగ్గులు

బేగంబజార్,జనవరి 14 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగ ను పురస్క రించుకుని శనివారం నగరంలోని పలు ప్రాం తాలలో తమ ముం గిళ్లను రంగురంగుల ముగ్గులను వేశారు. గోషామహల్ నియోజకవర్గంలోని కొన్ని చోట్ల తెల్లవారు జామున భోగ్గి మంటలను కాపుకు న్నారు. జాంబాగ్ డివి జన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ చిన్నారులకు గాలిపటాలను అందచేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి రాజేష్,అనిల్‌యాదవ్, రఘుకాంబ్లే,రామకృష్ణ, రేణుక,శేఖర్, ప్రమోద్, ఖాజాల్,జగత్‌నాయక్, ఉదయ్ సాయి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం గూటికి పండగొచ్చింది

**కాలనీలు, అపార్ట్‌మెంట్‌ల వద్ద ఘనంగా భోగి వేడుకలు**
**భోగి మంటలు.. గొబ్బెమ్మలు.. గంగిరెద్దులు, పతంగులతో సందడి**

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త : పట్నంలో పల్లె సంస్కృతి వెల్లివిరిసింది. భోగి మంటలు.. గొబ్బెమ్మలు.. పతంగులు.. గంగిరెద్దులు.. హరిదాసులతో నగరా నికి సంక్రాంతి కళ వచ్చింది. రంగు రంగుల రంగవల్లులు.. ఆకాశాన్నంటుతున్న పతంగులు.. తీపికారం రుచుల ఘుమఘుమలు. కొత్త దుస్తులతో కళకళలు.. పండగ షాపింగ్‌లతో నగరం కొత్త కాంతిని సంతరించుకుంది. శనివారం భోగి పండగను వైభవంగా జరుపుకొని.. ఆదివారం మకర సంక్రాంతికి.. సోమవారం కనుమకు ఆహ్వానం పలికేందుకు నగరవాసులు సిద్ధమయ్యారు. యువకులు భోగి మంటలువేసి సందడి చేశారు. పలు ప్రాంతాల్లో యువత, చిన్నారులు పతంగులను ఎగువేశారు. చిన్నారులకు భోగి పండ్లు పోసి వాయినాలు ఇచ్చిపుట్టుకున్నారు. మరో వైపు సిటీజనులు చాలామంది పండుగను తమవాళ్లతో జరుపుకొనేందుకు సొంతూళ్లకు బయలుదేరి వెళ్లారు. ఆర్టీసీ బస్సులు, రైళ్లు, ప్రైవేటు, స్వంత వాహనాల్లో నాలుగైదు రోజులుగా దాదాపు 25 లక్షల మంది నగరం నుంచి తరలి వెళ్లినట్లు అంచనా వేస్తున్నారు.



కొత్త ఆలోచనలకు నాంది పలకడమే భోగి ఉద్దేశ్యం : ఎమ్మెల్సీ కవిత

**బోసిపోయిన నగరం..** సంక్రాంతి సందర్భంగా పల్లెలు కళకళలాడుతున్నాయి. ఇంటి ముందు ముగ్గులు, గొబ్బెమ్మలు, ఇంటికొచ్చిన బంధుగణంలో సందడిగా మారాయి. అదే సమయంలో భాగ్యనగరం బోసిపోయింది. రాత్రి పగలూ తేడా లేకుండా రద్దీగా ఉంటే నగర రహదారులు ప్రస్తుతం ఖాళీగా కనిపిస్తున్నాయి. సంక్రాంతి సంబురాలను సొంతూళ్లలో నిర్వహించుకునేందుకు నగరవాసులంతా క్యూకట్టడంతో కాళీగా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రధాన రహదారులు, కూడళ్ల, వ్యాపార సముం దాయాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. సంవత్సరం పొడవునా రద్దీగా ఉండే రోడ్లు ఒక్కసారిగా ఖాళీగా కనిపిస్తుండటంతో పలువురు వాహనదారులు రయ్.. రయ్‌మంటూ దూసుకెళ్తున్నారు. హైదరాబాద్‌లోని నాంపల్లి, లక్డీకపూల్, రాజ్‌భవన్, అసెంబ్లీ రోడ్, నెక్లెస్‌రోడ్, అమీర్‌పేట్, పంజాగుట్ట, మాదాపూర్, శిల్పారామం, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారాయి.

పాత ఆలోచనలు భోగిమంటల్లో వేసి.. కొత్త ఆలోచనలకు నాంది పలకడమే ఈపండగ ఉద్దేశమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండగలను అందరం ఘనంగా జరుపుకుంటామన్నారు. హైదరాబాద్‌లోని కెబిఆర్ పార్కు వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన భోగి వేడుకలల్లో కవిత పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మనలోని ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్దామన్నారు. తెలంగాణ జాగృతి నుంచి భారత్ జాగృతి రూపాంతరం చెందాక మొదటి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. పల్లె వాతావరణాన్ని నగరానికి తీసుకువచ్చిన హైదరాబాద్ జాగృతి వారిని అభినందించారు. కాగా, భోగి వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, గంగిరెద్దుల ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## రంగోళి పోటీలలో మహిళలు పాల్గొనాలి

**హిమాయత్‌నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్**

హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: దేశభక్తిని చాటుతూ, మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించే రంగోళి పోటీలలో మహిళలు పాల్గొనాలని హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ పిలుపునిచ్చారు. బిజెపి మహిళా మోర్చా హిమాయత్‌నగర్ డివిజన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండువను పురస్క రించుకుని ముగ్గుల పోటీలను నిర్వహించింది. డివిజన్‌లో ఆనేక మంది మహిళలు శనివారం రంగు, రంగుల అందమైన ముగ్గులను వేసి తెలుగుజాతి సంస్కృతి, సాంప్ర దాయాలను ప్రతిబింభించేలా చేశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడు తూ అందంగా ముగ్గులు వేసిన ఫోటోలను తీసి వాట్సప్‌లో పంపాలని విజ్ఞప్తి చేశారు. గురువారం నుంచి ఆదివారం వరకు ఈ ముగ్గుల పోటీలు జరుగుతాయని, ఆదివారం విజేతలకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి బహుమతులను ప్రదానం చేస్తారని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా ఆమె పిల్లల కు పతంగ్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ అధ్యక్షురాలు శారద తదితరులు పాల్గొన్నారు.

## శరద్‌యాదవ్ మృతికి సంతాపం

సైఫాబాద్, జనవరి 14 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి, ప్రముఖ సోషలిస్టు నాయకుడు శరద్‌యాదవ్ మృతిపట్ల లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట రాజేశ్వర్‌రావు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోషలిస్టు నాయకుడిగా పేరు గడించిన శరద్‌యాదవ్ 7 సార్లు లోక్‌సభకు, మూడు సార్లు రాజ్యసభకు ఎన్నికై పేద, బడుగు బలహీనవర్గాలకు విశేషమైన సేవలు అందించారని ఆయన గుర్తు చేశారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

## దేవాలయాల ఈవోల సమస్యల పరిష్కారానికి కృషి

**దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**



మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ కార్యనిర్వహణ అధికారుల సంఘం ప్రతినిధులు

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో వివిధ దేవాలయాల్లో కార్యనిర్వహణ అధికారులుగా పనిచేస్తున్న వారికి సంబంధించిన సమస్య ల పరిష్కరించడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ కార్యనిర్వహణ అధికారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు అంజనారెడ్డి, సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు నరేందర్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు మారుతి, రాజేశ్ నేతృత్వంలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీనివాస రాజు, మహేందర్ గౌడ్, అంబుజా,లక్ష్మారెడ్డి, సత్యచంద్రరెడ్డి, సతీష్, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాసశర్మ, ఆంజనేయులు, కోశాధికారులు శశిధర్, నరేందర్‌రెడ్డి, సత్యనారాయణనాయుడు, సాంబశివరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో పెద్ద ఎత్తున పతంగుల అమ్మకాలు




చిన్న పిల్లలకు పతంగులు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్,మహ్మాద్ ఇస్మాయిల్ ఖాన్

చార్మినార్, జనవరి 14 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జారా హౌస్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున పతంగుల అమ్మకాలు జరిగాయి. జంట నగరాల లోని పలు ప్రాంతాలకు చెందిన యువత, చిన్న పిల్ల లు గుల్జారాహౌస్ లోని పతంగుల (గాలి పటా లు) దుకాణాల లో పతంగులను కొనుగోలు చేయటంతో విపరీతమైన రద్దీ కనిపించింది. సంక్రాంతి పండుగ రోజున యువత ఎంతో ఉత్సాహంతో భవనాలు మీద నుంచి కేరింతలు కొడుతూ పతంగులను ఎగురు వేస్తారు.దీంతో పతంగులకు భలే గిరాకీ నెలకుంది. కొనుగోలు దారులతో పతంగుల షాపులు కిటకిటలా డాయి. కాగా చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్,మహ్మాద్ ఇస్మాయిల్ ఖాన్‌తో పాటు పలువురు నాయకులు కలిసి కాలీకబర్‌లో చిన్న పిల్లలకు గాలి పటాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకుంటున్నారని తెలిపారు.సంక్రాంతి పండుగ సందర్భంగా చార్మినార్ పరిసర ప్రాంతాలలోని షాపులు రద్దీగా కనిపించాయి.

# సంక్రాంతికి పతంగులు ఎగరేయడం ఆనందంగా ఉంటుంది

**మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



పీపుల్స్‌ప్లాజా లో కైట్ ఫెస్టివల్ ను ప్రారంభిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట జనవరి 14,ప్రభాతవార్త : కొత్త సంవత్సరం జనవరి నెలలో వచ్చే పండుగ సంక్రాంతి అని,ఈ పండుగ సందర్భంగా చిన్నా రులు,పెద్దలు పతంగులు ఎగురవేయడం ఎంతో సంతోషంగా ఉంటుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి,సినిమాటోగ్రఫీ శాఖల మం త్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.శనివారం సంక్రాంతి సంబమురాలలో భాగంగా పీపుల్స్‌ప్లాజాలో ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈ సందర్భంగా మ ంత్రి చిన్నారులకు కైట్‌లను పంపిణీ చేసారు.కైట్‌ను ఎగురవేసారు.అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. సంక్రాంతి అంటే మూడు రోజులు జరుపుకునే పండుగ అన్నారు. సంక్రాంతి వచ్చిందంటే ఆడపడుచులు తమ లోగిళ్లను రంగు రంగుల రంగవల్లులతో అలంకరిస్తారని అన్నారు.తన చిన్న తనంలో ఉమ్మడి కుటుంబంతో కలిసి జరుపుకునే వారమని,ఇప్పుడు అలా లేద న్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పండుగల విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మన సంస్కృతి, ఆచారాలు పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ఈ కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాంపల్లి నియోజకవర్గం ఇంచార్జి ఆనంద్‌గౌడ్,గోషా మహల్ నియోజకవర్గ నాయకులు బాలరాజ్ యాదవ్, శైలేందర్,బాక్సర్ అశోక్,శ్రీనివాస్,తలసాని మహేష్‌యాదవ్,తలసాని స్కైలాబ్ యాదవ్,అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్,వెంకటేష్ రాజు, లక్ష్మీపతి,శేఖర్, అబ్బాస్,రజాక్, గజ్జెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పేదలకు బట్టలు పంపిణీ



అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యనిర్వాహక సభ్యురాలు సుజాత పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేయడం జరిగింది. శనివారం దేవుని అల్వాల్‌లోని హరిదాస మండపం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా పేదలకు తనకు తోచిన విధంగా సహాయం పడడం ఆనందంగా ఉందని సుజాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో తాళ్ళ వినయ్ శంకర్ మాధవ్ లక్ష్మణ్ లావణ్య క్రిష్ణారెడ్డి మాణిక్యరెడ్డి మల్లిఖార్జున్ గౌడ్ శేఖర్ పాల్గొన్నారు.

## అల్వాల్‌లో సంక్రాంతి సంబురాలు

అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: అల్వాల్ పట్టణంలో సంక్రాంతి సంబురాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భోగి మంటలు పుర వీధులులో దర్శనం ఇచ్చాయి. చిన్నా పెద్దా భోగి మంటలు వద్ద ఆనదంగా గడిపారు. ఇళ్ళు ముంగిట ముగ్గులు రూపంలలో హరివిల్లులు వెళిశాయి. కాలనీ సంక్షేమ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు ఆద్వర్యంలో ముగ్గులు పోటీలు జరిగాయి.





శిల్పారామంలో సంక్రాంతి సంబురాల్లో హరిదాసు, గంగిరెద్దుల విన్యాసాలు

## పెరేడ్ గ్రౌండ్‌లో సైనిక ఆయుధ ప్రదర్శన





రాకెట్ లాంచర్ ఎక్కుపెట్టిన యువతి

అల్వాల్, జనవరి 14 ప్రభాతవార్త: ఆర్మీ స్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరడ్ గ్రౌండ్‌లో సైనిక ఆయుధ ప్రదర్శన ఏర్పాటు చేశారు. బైసన్ డివిజన్ ఆద్వర్యంలో ప్రదర్శన రెండు రోజులు పాటు కొనసాగనున్నది. సైనిక సిబ్బంది ఉపయోగించే ఆయుధ వ్యవస్థలపై పౌరులులో అవగాహన కల్పించడం యువతను సైనిక దళాలుపై వైపు అకర్షింప చేయడం ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం. యుద్ద ట్యాంకులు రాడార్‌లు రాకెట్ లాంచర్‌లు తేలిక పాటి తుపాకులు మొబైల్ వెంటిలేటర్ ఆపరేషన్ థియేటర్ తదితర ఆయుధాలు రికవరీ వాహనాలు పరడ్ గ్రౌండ్‌లో కొలువు తీరాయి. సైనిక సిబ్బంది ఆయా ఆయుధాలు ఉపయోగించే పద్దతులను పౌరులకు విశదీకరించారు. యువత తుపాకులను పట్టుకుని అమితానందాన్ని పొందారు. యుద్ద ట్యాంకులపై ఎక్కి ఫోటోలకు పోటీపడ్డారు. సంక్రాంతి సెలవురోజులు కావడంతో ప్రజలు ప్రదర్శనకు తరలివచ్చారు.

# కార్పొరేటర్‌కు కన్నీటి వీడ్కోలు

**వేలాదిగా తలరివచ్చిన అభిమానులు.. పూర్తయిన దేవర కరుణాకర్ అంత్యక్రియలు**

మెహిదీపట్నం, జనవరి 14, ప్రభాతవార్త : జననేతలకు కార్వాన్ నియోజకవర్గ ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. వేలాది మంది జనసందోహం నుడమ అభిమానులు వెంటరాగ బీజేపీ అగ్రనేతలు, వివిద పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులతో పాటు కులసంఘాల నేతలు సైతం దేవర కరుణాకర్ అంత్యక్రియల్లో పాల్గొనడంతో కార్వాన్ పుర వీధులు శోకసంద్రంగా మారాయి. అభిమాన నేతను కడసారి చూసేందుకు శుక్రవారం నుంచే అభిమానులు కార్వాన్‌కు బారులు తీరడంతో కార్వాన్ పరిసరాలన్ని జనసంద్రంగా మారాయి. బ్రెయిన్ స్ట్రోక్‌తో గుడిమల్కాపూర్ కార్పొరేటర్ దేవర కరుణాకర్ హఠన్మరణం చెందడంతో ఆయన అంత్యక్రియలను శనివారం కార్వాన్‌లోని హిందూ స్మశాన వాటికలో నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఇంటి నుండి ప్రారంభమైన అంతిమయాత్ర సాయంత్రం వరకు కొనసాగింది. అంతిమయాత్రలో కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ మంత్రి,ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీ.కె అరుణ, ఎమ్మెల్యే రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, బీజేపీ జాతీయ నాయకులు మురళీదర్‌రావు, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌తో పాటు జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు పాల్గొని నివాళులర్పించారు. దేవర కరుణాకర్ పార్థీవదేహంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



దేవర అంతిమయాత్రలో అభిమానులు

**అడుగడుగున వీడ్కోలు స్టేజీలు..** తమ అభిమాన నేతకు అంతిమ వీడ్కోలు పలికేందుకు అభిమానులు శోభాయాత్రలో అడుగడుగున వీడ్కోలు స్టేజీలను ఏర్పాటు చేశారు. దేవర కరుణాకర్ అంతిమయాత్ర ప్రారంభమైన ఆయన ఇంటి నుంచి కార్వాన్‌లోని స్మశాన వాటిక వరకు వివిద పార్టీలకు చెందిన నాయకులతో పాటు అభిమానులు వీడ్కోలు స్టేజీల నుంచి పూలు చల్లుతూ జోహార్లు అర్పించారు.

## ముషీరాబాద్ ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి కార్పొరేటర్‌కు లేదు



ప్రసంగిస్తున్న గాంధీనగర్ బిఆర్ఎస్ నాయకులు

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను విమర్శించే స్థాయి గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌కుగాను ఆమె భర్త బిజెపి నేత వినయ్‌కుమార్‌క లేదని బిఆర్ఎస్ గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గాంధీనగర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నేతలు ముఠానరేశ్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, మారిశెట్టి నర్సింగరావు, ఆకుల శ్రీని వాస్, పోతుల శ్రీకాంత్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో రాకేశ్ మాట్లాడారు. ఎమ్మెల్యేను రాజీనామా చేయాలని డిమాండ్ చేసేబదులు మొదట కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో రాజీనామా చేయించాలని, అప్పుడు కేంద్రం నుంచి ఎన్నికోట్ల నిధులు మంజూరు చేయిస్తారో చూస్తా మని అన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని అభివృద్ధి ఎమ్మెల్యేగా ముఠా గోపాల్ చేసి నిరూపించారని, ఇందులో ప్రధానంగా రూ.425కోట్లతో స్టీల్‌బ్రిడ్జ్, రూ.90కోట్లతో నాలా రిటైనింగ్ వాల్ పనులు అని, ఇవి ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నా యని అన్నారు. 2018లో ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ కె.లక్ష్మణ్ నియోజకవర్గానికి ఏమి చేయలేదనే బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన ముఠాగోపాల్‌ను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. కాగా డాక్టర్ లక్ష్మణ్‌ను ఇక ఇక్కడి ప్రజలు నమ్మరని, చిత్తుచిత్తుగా ఓడించారని, ఇక తాను గెలవనని తెలిసే ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎంపిగా నామినేట్ అవడం సిగ్గుచేటన్నారు.

## నేత్రపర్వంగా గోదాసమేత రంగనాథస్వామి కల్యాణోత్సవం

చిక్కడపల్లి, జనవరి 14 ప్రభాతవార్త: భక్తులు తిలకిస్తుండగా, వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోదా సమేత రంగనాథ స్వామివారి కల్యాణ మహోత్సవం చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి నేత్రపర్వంగా సాగింది. ఆలయం వ్యవస్థాయ వంశీయుడు స్వర్గీయ జి.రాజేంద్రనాథ్ గౌడ్ కుమారుడు బి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి పెద్దసంఖ్యలో భక్తులు రావడం కనిపించింది. కల్యాణోత్సవానికి సంబంధించి అర్చక స్వాములు మండపాన్ని సిద్దంచేసి ఎదుర్కొలు కార్యక్రమం పూర్తి అయిన అనంతరం ఈ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కాగా 15న మకర సంక్రమణ పర్వది నోత్సవం సందర్భంగా ఉత్తరాయ పుణ్యకాలం ఉంటుందన్నారు. 16న కనుమ పండుగ సందర్భంగా ఉదయం 11 గంటలకు గోదాఅమ్మవారి కరినోము ఉత్సవాలుంటాయని అన్నారు.

**వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో..** వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గోదాదేవి కళ్యాణోత్సవాన్ని వైభవోపేతంగా శనివారం రాత్రి నిర్వహించారు. ఆలయం పునర్ నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల దేవనాథం ఆధ్వర్యంలో ఈ కల్యాణక్రతువు జరిగింది.



విజేతలకు బహుమతులు అ ందిస్తున్న ఎస్ఐ సజ్జనపు శ్రీధర్

# ఘనంగా ముగ్గుల పోటీలు

## విజేతలకు బహుమతులు అందజే

హుస్నాబాద్, జనవరి14, ప్రభాతవార్త

హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని శనివారం రోజున గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన మహిళలకు సర్పంచ్ రమేష్‌తో కలసి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ మాట్లాడుతూ వినూతన కార్యక్రమాలు చేపట్టడంలో పందిల్ల సర్పంచ్ రమేష్ ముందుంటారని, గతంలో ఆయన గ్రామంలోని పారిశుద్య కార్మికులకు యూనిఫామ్‌లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాబా ఆర్ట్స్ వెంకన్న, ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, ఉప సర్పంచ్ నెల్లి శ్రీనివాస్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలో అక్కన్నపేట వాసి ప్రతిభ



బహుమతి అందుకుంటున్న వొజ్జల రమదేవి

హుస్నాబాద్, (అక్కన్నపేట)జనవరి14, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం రోజున గ్రామ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో అక్కన్నపేట మండలం జనగామ గ్రామానికి చెందిన వొజ్జల రమాదేవి పాల్గొని మొదటి బహుమతి సాధించగా నిర్వాహకులు రూ 5వేల నగదు బహుమతిని అందజేశారు. అక్కన్నపేట మండలానికి చెందిన రమాదేవి చిగురుమామిడి మండలంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బహుమతి పొందడంతో రమాదేవి మండల ప్రజలతో పాటు గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేసిన కౌన్సిలర్



చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతి, సంప్రాదాయాలను ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని 17వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి రాధవేణుగోపాల్ అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం వార్డులోని పిల్లలకు ప్రధాని మోడీ బొమ్మతో కూడిన గాలిపటాలు చిన్నారులకు పంపిణీ చేసి మాట్లాడారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఒక్కరూ బిజెపికి మద్దతు ఇవ్వాల్సిన సమయం అసన్నమైందన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న బిజెపి నాయకులు



భద్రకాళి వీరభద్రస్వామిని దర్శించుకుంటున్న దృశ్యం

**కోహెడ, జనవరి 14, ప్రభాతవార్త :**మండల పరిధిలోని సముద్రాల గ్రామంలో భద్రకాళి వీరభద్రస్వామి జాతర సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి నాయకులు మాజీ హౌజ్ ఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి శనివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటీ సభ్యులు మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం స్వామివారి పటం ప్రసాదాలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అలయ కమిటీ చైర్మన్ రాజయ్య, ము కుందారెడ్డి, నాగిరెడ్డి సంజీవరెడ్డి, గుండా ప్రకాష్, వీరభద్రం, సంపత్‌రెడ్డి, మహేష్, శ్రీనివాస్, సత్యనారాయణ రమేష్, భాస్కర్, మల్లారెడ్డి, అజయ్, వినయ్, కార్తీక్, రాజయ్య, అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.



సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# బలహీన వర్గాల కోసం పని చేసిన మహానుభావుడు సత్యనారాయణరావు

## టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్, జనవరి14, ప్రభాతవార్త

బలహీన వార్గల కోస ం పని చేసిన మహాను భావుడు ఎమ్ఎస్ సత్యనారాయణ అని టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి అన్నారు. శనివారం రోజున సత్యనారాయణ జయంతి కార్యక్రమాన్ని హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేడం లింగమూర్తి సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ ఉమ్మడి కరీంనగర్‌లో జన్మించి, కాంగ్రెస్ పార్టీలో చేరి అంచలంచలుగా ఎదిగి ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా ఐదు రాష్ట్రలకు ఇంచార్జీగా వ్యవహరించారని గుర్తు చేశారు. నేటి తరం యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తారి రవిందర్, మాజీ ఎంపిటిసి ఎండి హస్సన్, పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, కౌన్సిలర్లు వల్లపు రాజు, పున్న లావణ్యసది, భూక్య సరోజన, నాయకులు రమాదేవి, బాలయ్య, బిక్యానాయక్, మాజీ జిల్లా జాయింట్ కన్వీనర్ వెన్నరాజు, గణేష్, సుధాకర్, కుమార్, విశ్వతేజతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌లో అతరాష్ట్ర గోల్డ్ కప్ తుదిపోరు



క్రికెట్ మ్యాచ్‌ను తలకించేందుకు వచ్చిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** గత పక్షం రోజులుగా పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో కొనసాగుతున్న క్విజ్జర్ యాపై అంతరాష్ట్ర క్రికెట్ టౌర్నమెంట్ ఆదివారంతో ముగియనుంది. ఆదివారం జరిగే తుది పోరులో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు సంబంధించిన ఆఫీసన జిబిఆర్ జట్టు గ్రీన్ సిటీ అచ్చంపేట జట్టుతో సై అననుంది. శనివారం జరిగిన సెమీ ఫైనల్‌లో అచ్చంపేట ఆఫీస్ జిబిఆర్ జట్టు జహీరాబాద్ కోహినూర్ కెఎఫ్ జట్టుపై నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనట్ పోరుకు అర్హత సాదించింది. ఫైనల్ పోరుకు ముఖ్య అతిథిగా హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరై క్రికెట్‌ను తిలకించారు. ఆదివారం జరిగే ఫైనల్ పోటీలో విజయం సాధించిన జట్టుకు 5లక్షల నగదు బహుమతితో పాటు కప్పు, రన్నర్ జట్టుకు 3లక్షల రూపాయలు, కప్పును అందచేయనున్నారు. గత పక్షం రోజులుగా పట్టణం క్రీడాకారుల, యువకులతో సందడిగి మారిందని చెప్పవచ్చు. ఆదివారం సంక్రాంతి పండగతో పాటు క్రీడాకారులకు ఇష్టమైన క్రికెట్ అంతర్‌రాష్ట్ర తుది పోరు జరుగనుండటంతో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని జహీరాబాద్, న్యాల్‌కల్, రాయికోడ్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి మండలాలకు చెందిన యువకులు తుది పోరును తిలకించేందుకు పట్టణానికి రానుండటంతో ఆదివారం పట్టణం సందడిగా మారడం ఖాయమని చెప్పవచ్చు.

## స్వామి వారిని దర్శించుకున్న గురుస్వామి

కొమురవెల్లి, జనవరి 14, ప్రభాతవార్త :

అయ్యప్ప స్వామి మకర జ్యోతి పర్వదినాన సంక్రాంతి శుభ సందర్భంగా మల్లికార్జున స్వామిని డాక్టర్ కొత్వల్ దయానంద్ గురుస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈవో బాలాజీ అయను శాలు వాతో ఘనంగా సత్కరించారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కొమురవెల్లి సభ్యులను జిల్లా అధ్యక్షులు స్వామిని శాలువాతో సత్కరిగించారు. అలాగే అంబటిపల్లి ఈశ్వర్‌ను హెచ్‌ఆర్‌సి మహిళా విభాగంలో రేణుక, నర్సింలుగౌడ్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

## మర్రిముత్యాలలో క్రీడలను ప్రారంభించిన ఎంపిపి



క్రీడాకారులకు క్రీడ దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంపిపి, సర్పంచ్‌ల

**కొమురవెల్లి, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని మర్రిముత్యాల గ్రామంలో సర్పంచ్ పద్మ కృష్ణారెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడ పోటీలను ఎంపిపి తలారి కీర్తన కిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సంక్రాంతి సంబురాల సందర్భంగా క్రీడ పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువత విద్యాతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో క్రీడారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాలను విడుదల చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆహ్వాన పత్రిక అందజేత

జగదేవ్‌పూర్, జనవరి 14 (ప్రభాతవార్త):

జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో ఈనెల 16వ తేదీన చాట్లపల్లి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ ఆర్థిక సహకారంతో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా శనివారం గజ్వేల్‌లో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని, మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ యాదవరెడ్డిలను కలిసి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రావాలని సర్పంచ్ రాచర్ల నరేష్‌గుప్త, క్రీడాకారుల టీం ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి చెడు వ్యసనాలకు దూరం చేసేందుకే ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని, ఈనెల 16న ప్రారంభమయ్యే క్రికెట్ టోర్నమెంట్‌లో యువత అధిక సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని పరీక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్, గౌస్, కల్యాణ్‌కిషోర్, సాయి, నవీన్, రమేష్, ఎలందర్, సాయికుమార్, భాను, అలిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ అమ్మవారికి సదర్ పటం



కొండపోచమ్మ ఆలయంలో వేసిన సదర్ పటంను తిలకిస్తున్న భక్తులు

**జగదేవ్‌పూర్, జనవరి 14 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారికి ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు మాసూరి కావ్యదర్గయ్య ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి సదర్‌పటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం బైండ్ల వారి జమడిక మోతలతో రంగురంగుల ముగ్గులతో అమ్మవారికి సదర్ పటం వేయగా డప్పుచప్పుళ్ళతో ఘటపు కుండను, బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీ కొండ పోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించగా బైండ్ల వారు జమడిక డప్పు చప్పుళ్ళతో భారతివ్రగా శివసత్తులు పూనకాలతో సదర్ పటంలో నృత్యాలు చేస్తూ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతర ప్రారంభానికి ముందు భోగి పండుగ రోజున అమ్మవారికి సదర్ పటం వేయడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. త్వరలో జాతర ప్రారంభం అవుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, పుల్లం కనకయ్య, అంజయ్య, హరిబాబు, చందు, ఆలయ పూజారులు గోవర్ధన్, రమేష్, అయిలయ్య, కృష్ణ, తిరుపతి, లక్ష్మణ్, కనకయ్య, కొండయ్య, మల్లయ్య, సిబ్బంది చిన్న, సుధాకర్, చందు, తీగుల్‌నర్సాపూర్ గ్రామ రైతుబంధు అధ్యక్షుడు, మాజీ చైర్మన్ లక్ష్మినర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం కమిటీ ఎన్నిక




కురుమ ఉద్యోగుల నూతన కమిటీ దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 14, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జిల్లా కురుమ ఉద్యోగుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొలుపుల రాములు, చిత్రి సా ్వమిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా రాములు, రవి, లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా బండారి మల్లేశం, పర్శరాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా బైతి ఐలయ్య, మీసా వెంకన్న, ధనగర్, వెంకట్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాములు, స్వామిలు మాట్లాడుతూ జిల్లాలోని కురుమ కులస్తుల అభివృద్ధికి, ఔన్నత్యానికి కృషి చేయడంతో పాటు పేద విద్యార్థు పై చదువులకు సంఘం తమ వంతు సహకారం అందిస్తుందన్నారు. రాజకీయంగా ముందుకు వెళ్తున్న కురుమలకు కురుమ ఉద్యోగ సంఘం ఎల్లాప్పుడు అండగా ఉంటుందన్నారు. కురుమలు రాజకీయంగా, అర్థికంగా, విద్య పరంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**న్యాల్‌కల్, జనవరి 14, ప్రభాతవార్త:** సంక్రాంతి పండగను పురష్కరించుకుని శనివారం జరుపుకున్న భోగి పండగను ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల నుంచి పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లిన వారు తమ పిల్లా పాపలతో స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామంలో సందడి వాతావరణం కానవచ్చింది. పండగను పురష్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామంలో ప్రతి సంవత్సరం మాదిరిగా గ్రామంలోని ఆంజనేయస్వామి వారి ఆలయ పరిసరాల్లో గ్రామానికి చెందిన బాలికలకు, మహిళలకు ముగ్గల పోటీలు నిర్వహించారు. చిన్నారి బాలికలు ఉత్సాహంతో ఆలయ పరిసరాల్లో రంగు రంగు ముగ్గులు వేయడంతో ఆ ప్రాంతం ముగ్గులతో శోభాయమానంగా మారిపోయింది. మండలంలోని ఆ యా గ్రామాల్లో సైతం ముగ్గుల పోటీలు నిర్వహించి ప్రతిమ ముగ్గులు వేసిన వారికి బహుమతులు అందచేశారు.

## పొట్లపల్లిలో వ్యక్తి బలవన్మరణం

హుస్నాబాద్, జనవరి14, ప్రభాతవార్త

హుస్నాబాద్ మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన మౌటం సంపత్(43)అనే వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘన చోటు చేసుకుంది. ఈ ఘటనకు కుటుంబకలహాలు కారణమని తెలుస్తోంది. పండగపూట ఈ విషాదం నెలకొనడంతో కుటుంబంలో విషాధచాయులు అలుముకున్నాయి. అయితే సంపత్ కుటుంబంలో ఒకరికి అక్రమ సంబంధాల కారణంగానే సంపత్ ఉరిపోసుకుని మృతి చెందాడని అతని మృతికి కారణమని గ్రామస్థులు చెప్పుకుంటున్నారు. పోలీసులకు సమాచారం అందిన వెంటనే సంఘటనాస్థలానికి వెళ్ళారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి తిరువాభరణ శోభాయాత్ర



పట్టణంలో మారుమోగిన అయ్యప్ప శరణుఘోష

హుస్నాబాద్, జనవరి14, ప్రభాతవార్త

మకరజ్యోతి సందర్భంగా అయ్యప్ప తిరువాభరణ శోభాయాత్ర, నగరసం కీర్తనలతో శరణుఘోష హుస్నాబాద్ పట్టణంలో మారుమోగిపోయింది. శనివారం నాడు హుస్నాబాద్ అయ్యప్పదేవాలయం నుండి పట్టణంలో శోభాయాత్ర ఆరంభించే ముందు మరకతలిం గశ్వరస్వామి ఆలయంలో మాజీ ఎంపిపి గురుస్వామి అయిన ఆకుల వెంకట్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఆభరణాలను చేయిం చిన అయ్యప్పదేవాలయం కమిటీ తిరువాభరణతో యాత్రను నిర్వహించింది. అనంతరం తీర్థప్రసాదములు, అన్నప్రసాదములు భక్తులకు అందించారు. కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు వాల సుప్రజనవీన్‌రావు, బోజు రమాదేవిరవిందర్, చిత్తారి పద్మరవిందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, గురుస్వాములు వెల్దండి వెంకటరమణ, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, యండి అయూబ్, మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, కొత్తపల్లి అశోక్, కూతాటి విజయ్‌భాస్కర్, య్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## ఝరాసంగంలో డంక్ అండ్ డ్రైవ్ తనిఖీ



డంక్ అండ్ డ్రైవ్‌లో బ్రీథ్ పరీక్షలు చేస్తున్న ఎస్ఐ రాజేందర్‌రెడ్డి

**ఝరాసంగం, జనవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగం పట్టణ శివారులో శనివారం డంక్ ఆండ్ డ్రైవ్‌లో భాగంగా బ్రీథ్ పరీక్షలు నిర్వహించారు. వాహనాలపై అటుగా వచ్చిన వాహన చోదకులకు పరీక్షలు నిర్వహించారు. రోడ్లపై ప్రయాణించే సమ యాల్లో మధ్యం సేవించి వాహనాలు తోలితే తమతో పాటు తమ కుటుంబ సభ్యులు సమస్యలకు గరికావాల్సి వస్తుందని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు.

# నేటి నుంచి బండ మల్లన్న జాతర

మిర్‌దొడ్డి, జనవరి 14, ప్రభాతవార్త

ప్రకృతి అందాల నడుమ వందలాది సంవత్సరాల క్రితం భక్తుల కోరికలు తీర్చే బండ మల్లన ్న మిర్‌దొడ్డి మండలం జంగపల్లి శివారులో వెలిసి భక్తుల కోరికలు ఈడేరుస్తుంది. మిర్‌దొడ్డి మండలం వీరారెడ్డిపల్లి జంగపల్లి ఇరు గ్రామాల పొలి మేరల్లో ఉన్న మల్లన్న బండపై ప్రతి సంవత్సరం సంక్రాంతి పండగ పర్వదినాన వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన బండ మల్లన్న జాతర జరుగుతుంది. దాదాపు 120 ఎకరాల విస్తీర్ణం కలిగి 160 గజాల ఎత్తు కలిగి ఉన్న బండపై పరమేశ్వరుడు మల్లన్న దేవుడిగా అవతరించి ఇక్కడి ప్రజల పాలిట కొంగు బంగా రంగా అవతరించాడని ప్రజల విశ్వాసం. విశాలమైన ఈ బండపై రాజరాజేశ్వర స్వామి దేవాలయం, వెంకటేశ్వరాలయం, పాండవుల విగ్రహాలు, హనుమాన్ దేవాలయం, నాగదేవతాలయం, పోచమ్మ దేవాలయంతోపాటు పుట్టు గుండం, మల్లన్న పాదముద్రలతోపాటు ఎన్నో దేవతా విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి యేటా జనవరి మొదటి వారంలో బండపై బోనాల ప్రారంభంతో సంక్రాంతి సంబరాలు ఆయా గ్రామాల్లో ప్రారంభమై సంక్రాంతి వరకు కొనసాగుతుంది. బండ చుట్టూ ఉన్న గ్రామాలు జంగపల్లి, అల్మాజిపూర్, వీరారెడ్డిపల్లి, చెప్యాల గ్రామాలకు చెందిన ఎడ్లబండ్లు బండపై కొలువు దీరిన మల్లన్న దేవాలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణ చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. బండపై సహజసిద్దంగా వెలసిన పుట్టుగుండంలో దశాబ్దాలుగా గడుస్తున్న బావిలో నీరు ఎన్ని కరువు కాటకాలు ఎదురైనా నేటికీ నీరు పుష్కలంగా ఉండడం మల్లన్న దేవుడి మహిమగా భక్తులు కొనియాడుతారు. పుట్టుగుండంలోని నీరు రైతులు తమ తమ పొలాల్లో చల్లినట్లయితే పంటలు విరివిగా పండుతాయని రైతులు గొప్పలుగా చెప్పుకుంటారు. బండమల్లన్న జాతర అనంతరం రెండు రోజుల పాటు, వీరారెడ్డిపల్లి జంగపల్లి జాతర జరుపుకోవడం ఈ రెండు గ్రామాల్లో ఆనవాయితీగా వస్తుంది. మల్లికార్జున దేవాలయం సహజసిద్దంగా వెలిసిన సొరికెలాంటి బండలోవెలిసిన కారణంగా బండ మల్లన్నగా పేరు ప్రఖ్యాతలుగా ప్రసిద్ధి చెందింది. ఈ జాతరకు వరంగల్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ వంటి జిల్లాల నుంచే కాక బొంబాయి, పూణే, జిల్‌గావ్, నాందేడు వంటి పట్టణాలకు వలస వెళ్లిన వారు సైతం బండమల్లన్నను దర్శించుకొని మొ క్కులు తీర్చుకుంటారు.

## భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి

బండ మల్లన్న జాతర సందర్భంగా భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పన్యాల వెంకటరెడ్డి, కంచం యాదగిరి, ఎంపిటిసి బాలమల్లేశంగౌడ్‌లు, ఆలయ పూజారి జంగం లింగం, కొమురయ్యలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ దుబ్బాక సీఐ మున్నూరు కృష్ణ అధ్వర్యంలో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# అయ్యప్ప కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## ఆభరణాల ఊరేగింపు చెక్క భజనలో పాల్గొన్న ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సదాశివపేట, జనవరి 14, ప్రభాతవార్త:

ధైవ మార్గంలోని మనశ్శాంతి లభిస్తుందని అయ్యప్ప కృపతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం అయ్యప్ప సేవా సమితి అధ్వర్యంలో అభకణాల ఊరేగింపు కార్యక్రమాన్ని సంగమేశ్వర ఆలయ కీర్తిశేషులు బిఎన్‌ఆర్ నరసింహరావు ఆశీస్సులతో ఆలయంలో అభరణాలకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పోరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొని అభరణాలను దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తు ప్రజలందరికి ఎల్లవెళలా అండగా ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు. అనంతరం ఊరేగింపులో పాల్గొన్న 108రోజులు దీక్ష చేసిన స్వాములు అభరణాలను నెత్తిన పెట్టుకుని అయ్యప్ప శరణు ఘోషలతో ఊరేగింపుగా పురవీధుల మీదుగా ఆటపాటలతో కోలాటం భజనలతో వివిధ కళాకారుల సంస్కృతిక కార్యక్రమాల ద్వారా అభరణాల ద్వారా ఊరేగించుకుంటూ దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా నాలుగు గంటల వరకు మందిరాన్ని చేరుకుని 5గంటలకు గణపతి హోమం అనంతరం స్వామి వారికి నేహాభిషేకం, స్వాముల భజన కీర్తనలు 18మెట్ల పడిన వెలిగించి పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింతగోపాల్‌స్వామి, గురుస్వాములు, గొనె శంకర్, గురుస్వామి సుధాకర్, ఒడెల ప్రభుగుప్తా గురుస్వామి, నాయుడు గురుస్వామి, ఒడెల రవి గురుస్వామి, దత్తు గురుస్వామి, దశరథ్, జయరాంగౌడ్, చెన్నాకర్,



ఎమ్మెల్యే జగ్గారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, పిఎంఆర్ డెవలపర్, పులిమామిడి రాజు, శ్రీశైలం, శ్రీనివాస్, నాగరాజ్‌గౌడ్, తుమ్మలపల్లి పృధ్వీరాజ్, 108 రోజులు మాలధార స్వాములు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా సంగారెడ్డ శాసనసభ్యులు తూర్పు జయప్రకాష్‌రెడ్డి, వాని పార్టీ శ్రేణులు అయ్యప్ప సేవా సమితి వారు నిర్వహించిన అభరణాల ఊరేగింపులో చెక్క భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప సేవా సమితి అధ్వర్యంలో ఎమ్మెల్యే జగ్గారెడ్డిని సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాగేష్, కృష్ణ, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



శివాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందచేస్తున్న దృశ్యం

## శివాలయ నిర్మాణానికి మాణిక్యం ఆర్థిక సహాయం

**కంది, జనవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని ఉత్తర్‌పల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి తన వంతుగా డిసిసిబి బ్యాంక్ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం 50వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్నం మాణిక్యం ఆలయ కమిటి బాధ్యులకు 50వేల రూపాయలను అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి బాలయ్య, గంగా నర్సరీ ఐసి మోహన్, ప్రేమానందం, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

**జహీరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** ఆ ఇల్లాలికి ఏం కష్టమొచ్చిందో తెలియదు కాని జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండలంలోని ఆనెగుంట గ్రామానికి చెందిన బుడగజంగం రేణుక తన ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుంది. మృతి చెందిన రేణుకకు సంవత్సరం క్రితమే గ్రామానికి చెందిన బుడగ జంగం శేఖర్‌తో వివాహం అయింది. ప్రస్తుతం రేణుక గర్భవతిగా ఉన్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## ఆటో, బైక్ ఢీ కొని పలువురికి గాయాలు

**తొగుట, జనవరి 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చందాపూర్‌లో శనివారం ఆటో బైక్ ఢీ కొని పలువురికి గాయలైనాయి. చందాపూర్ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న ఆటోను సిద్దిపేట నుంచి అతివేగంగా అజాగ్రత్తగా బైక్‌పై వస్తున్న వ్యక్తి ఆటోను ఢీ కొట్టడంతో ఆటో బోల్తాపడడంతో పలువురు గాయలకు గురియ్యారు. బాధితులను వెంటనే 108లో సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. చందాపూర్ గ్రామానికి చెందిన బెజగామ రాజు ఫిర్యాదు మేరకు తొగుట పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## వందశాతం ఉత్తీర్ణత నిబంధన ఉపసంహరించాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 14, ప్రభాతవార్త:**

పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విధించిన నిబంధనాలను ఉపసంహరించాలని టిపిఆర్‌టియు వ్యవస్థాపన అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సబ్జెక్ట్ టీచర్లు, ఉపాధ్యాయుల భర్తీలు చేయకుండా ఫలితాలు ఏలా సాధిస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న సుమారు 34 వేల పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పారిశుధ్య కార్మికులకు సహాయం



పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న యువకులు

**హత్నూర, జనవరి 14, ప్రభాతవార్త:**

తన మిత్రుని జ్ఞాపకార్థం అతని మిత్రులు సామాజిక సేవ చేయడానికి ముందుకు వచ్చారు. హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన అల్లంకి నరేష్ గుప్తా మొదటి వర్ధంతి సందర్భంగా ఎస్ఎస్‌సి బ్యాచ్ మిత్రులు శనివారం హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు అతని మిత్రులు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.

# క్రీడలవల్ల శారీరక ధృఢత్వం మెరుగుపడుతుంది

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలను బ్యాటింగ్ చేస్తూ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జనవరి 14, ప్రభాతవార్త:** గ్రామణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నా మని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన రుద్రారం ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీలను శనివారం నాడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలపై ఆకస్తి పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాలవల్ల శారీక దృఢత్వం మెరుగుపడడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు ఆటలు ఆడడం వలన శారీరకంగా, మానసికంగా ఎదుగుతారని, కావున నేటి యువత సెల్‌ఫోన్లో గేమ్‌లు మానేసి ఆటలు, క్రీడాలపై మక్కువ పెంచుకొని ప్రతి రోజు ఆటలు తప్పనిసరిగా ఆడాలని ఎమ్మెల్యే క్రీడాకారు లకు, విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ రాజు, పటాన్‌చెరు కార్పోరేటరజ్ మెట్టు కుమార్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత క్రీడల్లో రాణించాలి

**- కేశంపేట జడ్పీటీసీ విశాలశ్రావణ్‌రెడ్డి**

**షాద్‌నగర్, జనవరి 14, (ప్రభాతవార్త) :** నేటి సమాజంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని కేశంపేట జడ్పీటీసీ విశాలశ్రావణ్‌రెడ్డి అన్నారు. శనివారం సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండలంలోని పాపిరెడ్డి గూడ, తూర్పుగడ్డ తండా, సంతాపూర్ గ్రామాలల్లో నిర్వహిస్తున్న వివిధ క్రికెట్ పోటీలను కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ క్రీడారంగంలో రాణిస్తే వారికి అంతర్జీయ కీర్తి లభిస్తుందని, ప్రతి ఒక్కరు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకోవడానికి ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడుతాయని ఆమె అన్నారు. క్రీడాకా రులు రాణించి పుట్టిన ఊరికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మాన సుస్పూర్తిగా కోరుకుంటున్నానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలుపాల్గొన్నారు.



స్కూటీని బహుమతిగా అందజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు

# స్కూటీని బహుమతిగా అందజేత

**పటాన్‌చెరు, జనవరి 14, ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భోగి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బిరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కెటిఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా దేవాలయంలోని దివ్యాంగ అర్చకుడు అనంతయ్యకు స్కూటీని బహుమతిగా అందజేశారు. ఈ సందర్బంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా ఉత్సాహంగా జరుపుకోవాలని అన్నారు. దివ్యాంగులకు సహాయం సహకారాలు అందించినందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండ్ల సుజాత మహేందర్‌రెడ్డి, నాయకులు బీరప్ప, తలారి కృష్ణ, ఉదయ భాస్కర్‌రెడ్డి, మన్నే స్వామి, శంకర్, శ్రీను, కృష్ణ, శ్రీకాంత్, సోమ చారి, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శంభు దేవాలయ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త**

దుద్దెడ స్వయం భూ శంభు దేవాలంలో ఈ నెల 17 నుండి మూడు రోజులపాటు దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు అలయ చైర్మన్ రామచంద్రమూర్తి శనివారం ఒక ప్రకటలో తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## టోర్నమెంటులో మర్పడ్గ లకుడారం జట్ల గెలుపు



గెలుపొందిన జట్టుకు ట్రోఫీని అందిస్తున్న దృశ్యం

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త**

కీర్తీ శేషులు విశ్రాంత ఉపాధ్యాయుడు గూడ మల్లారెడ్డి మండల స్థాయి స్మారక వాలీబాల్ టోర్నమెంటు గత నాలుగు రోజులుగా వెలికట్టలో సాగి శనివారంతో ముగిసింది. ఈ టోర్నమెంటులో మొదటి స్థానంలో మర్పడ్గ, రెండవ స్థానంలో లకుడారం జట్టు నిలించాయి. మెదటి నగదు బహుమతి మర్పడ్గకు రూ॥ 10 వేలు, రెండవ నగదు బహుమతిగా లకుడారంకు రూ॥ 5 వేలను గెలుపొందిన జట్లకు అందించారు. కార్యక్రమంలో ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచులు అమ్ముల రమెష్, గూడెం లక్ష్మారెడ్డి, ఎంపిటీసీల మండల ఫోరం అధ్యక్షుడు చింతల సాయిబాబా, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాల సాయిరాం, వ్యాయమ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్, మల్లారెడ్డి సతీమణి సరోజనమ్మ, ఆమె కుమారులు రాష్ట్ర రెడ్డి జెఎసి కార్యదర్శి మహేందర్ రెడ్డి, ఎనార్జీ పుడ్స్ అధినేత నరేందర్ రెడ్డి, పిఈటీలు బాబు, ప్రవీణ్, అఖిల్ వేణు, రంగన్న, సిద్దిపేట కౌన్సిలర్ వరాల కవిత సురేశ్, ప్రవీణ్‌రెడ్డి, గోపాలకృష్ణారెడ్డి, టోర్నమెంటు అర్గనైజర్ దొమ్మాట రాజు, విజ్జగిరి ప్రభాకర్, వివిధ గ్రామాల జట్లు పాల్గొన్నాయి. గెలుపొందిన జట్లకు కప్పుతోపాటు జ్ఞాపికలను అందించారు.

## ఆటలో మొదటి స్థానంలో నిలిచి పేరు నిలబెట్టాలి

**ఎంపిటీసీల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్**



క్రీడాకారులను అభినందిస్తున్న దేవి రవీందర్

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త**

క్రీడలు శరీర దారుడ్యంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఎంపిటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శనివారం వెలికట్టలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటులో రెండవ స్థానంలో నిలిచిన లకుడారం జట్టుకు ప్రోత్సహక బహుమతిగా రూ॥ 3 వేలను అందించినట్లు క్రీడకారులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీలో గెలుపు ఓటములు సహజమని. ఓటమిని గెలుపుకు నాందిగా భావించాలని సూచించారు. రెండవ స్థానంతో సంతృప్తి చెందకుండా ఆడిన ప్రతి ఆటలో మొదటి స్థానంలో నిలిచెలా కృషి చేయాలని క్రీడకారులకు ఆయన సూచించారు. రెండవ స్థానంలో నిలించినందుకు క్రీడకారులను అభినందించారు. మరిన్ని టోర్నమెంట్లల్లో పాల్గొని గ్రామానికి, కుకునూరుపల్లి మండలానికి మంచి పేరు తెవాలని ఆయన అకాంక్షించినట్లు తెలిపారు. ఆయన కోరిక మేరకు రాబోవు టోర్నమెంట్లల్లో మొదటి స్థానంలో నిలుస్తామని ముందు ముందు ఇలాగే మరిన్ని ప్రోత్సహకాలు మా క్రీడకారులకు అందించాలని వారు ఆయనను కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**కొండపాక, జనవరి 14, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భాకీ యాదగిరి అనారోగ్యంతో శనివారం దుదెదడలో మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ॥ 3 వేల ఆర్థిక సహాయన్ని, 50 కేజిల బియ్యాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ఎకైక లక్ష్యంగా పని చేసిన వ్యక్తి బాకీ యాదగిరి అన్నారు. రాష్ట్ర సాధన కోసం సెల్ టవర్ ఎక్కి కేంద్రం వేంటనే తెలంగాణ రాష్ట్రన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారని తెలపారు. మలిదశ ఉద్యమంలో క్రీయశీలకంగా పని చేశాడని గుర్తు చేశారు. మృతుని కుటుంబనికి అన్ని రకాలుగా అండగా ఉంటానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో పల్లె బాబు, యాదగిరి, చిలుముల శ్రీరాములు, దేవా సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు బాకీ పభాకర్, ఎం డి మోహినుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌కు బిఎమ్ఆర్ ఆర్థిక సహాయం

**దోమ.జనవరి 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామ పంచాయతీ గోన్నానాయక్ తాండాలో బిపిఎల్ ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు.గురవారంనాడు పైనల్ మ్యాచ్‌నిర్వహించగా ముఖ్యఅతిథిగా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి హజరయ్యారు.పైనల్‌లో విజేతలుగా గెలిచినవారికి బహుమతి ప్రదానం చేశారు.తనవంతు సహాయంగా టోర్నమెంట్ నిర్వాహికులకు 15 వేల రూపాయలు సహాయం అందజేశారు.బోంపల్లి గ్రామములో క్రికెట్ ప్రీమియర్ లీగ్ పైనల్‌మ్యాచ్ నిర్వహించగా ముఖ్యఅతిదిగా బుయ్యని మనోహర్‌రెడ్డి హజ రయ్యారు.విజేతలుగా నిలిచిన జట్టుకు 10 వేల రూపాయలు తన వంతు సహా యంగా అందజేశారు.



నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు జయరాములు

# పద్మశాలి భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**-జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు**

**మెదక్ అర్బన్, జనవరి14 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో పద్మశాలి భవన నిర్మాణానికి, మార్కెండేయ స్వామి మందిరం, ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కూరగాయల మార్కెట్ ఆవరణలో 2023 పద్మాశాలి సంఘం నూతన క్యాలెండర్‌ను మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేకల జయరాములు మాట్లాడుతూ ఇతర కులస్తులకు ఇచ్చిన విధంగా పద్మశాలీలకు బట్టలు అమ్ముకునేందుకు వాహనాలు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు శెట్టయ్య, భిక్షపతి, మెదక్ మండల అధ్యక్షులు మేకల నర్సింలు, కోశాధికారి ఈగ రాజు, జిల్లా కన్వీనర్ విశ్వనాథం, 29వ వార్డు కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ, సహకార సంఘం అధ్యక్షులు బొద్దుల సంతోష్, పట్టణ అధ్యక్షులు తుమ్మ లక్ష్మీనారాయణ, పద్మశాల యువజన సంఘం అధ్యక్షులు శ్రీధర్, తొగిట పద్మశాలి అధ్యక్షులు వలకటి నర్సింహులు, పద్మశాలి యుజవన సంఘం ప్రచార కార్యదర్శి సిరిగిద్దే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే



వెంకటేశంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**వెల్దుర్తి, జనవరి14 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని అంగడిపేట కాలనీకి చెందిన మాజీ ఉప సర్పంచి కర్రె వెంకటేశం తల్లి కర్రె కిష్టయ్య శుక్రవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి శనివారం మాజీ ఉప సర్పంచి కర్రె వెంకటేశంను పరామర్శించారు. మనోధైర్యంతో ఉండాలని, అండగా ఉంటామని భరోసా కల్పించారు.

వెల్దుర్తి మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఇటీవల ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అశోక్‌గౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మనుమరాలు భోగి పండుగను జరుపుకుంటుండగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బాల్‌రెడ్డి, బోయిని రాములు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు



గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేస్తున్న సర్పంచి ఉమ

**కొల్చారం, జనవరి14 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కొల్చారంలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఛత్రపతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచి ఉమ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. అందరూ సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. మొదటి బహుమతిని పాలాట ప్రవళిక, రెండవ బహుమతిని పాలాట శ్రుత్య, మూడవ బహుమతిని తిమ్మనగారి పుష్పలు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ వడ్ల ప్రభాకర్, రాజేందర్‌గౌడ్, మల్లేశం, కిరణ్ కుమార్, భాస్కర్, సాకేత్, దీక్షిత్, సంజయ్, ప్రసాద్, సాయి, ఛత్రపతి యువజన సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆటతో యువతకు శారీరక దారుఢ్యం

**పూడూరు. జనవరి 14, ప్రభాతవార్త :**

ఆటల్లో చురుకుగా పాల్గొనే యువతకు శారీరక దారూఢ్యంతోపాటు మానసికోల్లాంగా ఉండే అవకాశం ఉందని మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు.పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్ పంచాయతీ అనుబంధ గ్రామం రాకంచెర్లలో సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య ఆ ధ్వర్యంలో గత రెండు రోజులుగానిర్వహించిన జిల్లాస్థాయి కబడీ టోర్నీమెంట్‌లో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్‌కు చెందిన జట్టు విజేతగా నిల్వగా,పూడూరు మండలం రాకంచెర్ల గ్రామా నికి చెందిన జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ము గింపు సమావేశంలో విజేతలకు కప్పులతో పాటు మొదటి నగదు బహుమతి రూ.10వేలు,రెండవ నగదు బహుమతి రూ.5వేలను అందజేశా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యు వత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిధ్యం వహిం చిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు.ఆటల పోటీలలో ఓట మీ,గెలుపు సహజమని,ఓడినవారు నిరాశకు గురికాకూడదని, నేటి ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలని వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. యువత చదువుతోపాటు ఆటలకు కొంత సమయాన్ని కేటాంచారు.



రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రైతులకు సరిపడా ఎరువులు పంపిణీ చేస్తున్న బిఆర్ఎస్ సర్కారు

**సొసైటీ చైర్మన్ కనకరాజు**

**చిన్నకోడూరు, జనవరి 14, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు ఇంటి వద్దకే తీసుకవచ్చి అందిస్తుందని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు తెలిపారు. మండల పరిధిలోని గంగాపూర్‌లో శనివారం రైతులకు ఎరువులను సొసైటీ ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సిఎం కెసిఅర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో రైతులకు ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా బిఅర్ఎస్ సర్కారు రైతుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించిన ఘనత బిఅర్ఎస్ సర్కార్‌కే దక్కుతుందన్నారు. రైతులకు ఎరువులు అందిస్తున్న సిఎం కెసిఅర్, మంత్రి హరీశ్‌రావులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యం రామగౌడ్, సొసైటీ డైరెక్టర్ అశోక్‌రెడ్డి, సీఈవో నాగరాజు, బిఅర్ఎస్ నాయకులు కొండం రవీందర్‌రెడ్డి, సొసైటీ సిబ్బంది పర్శరాములు, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వాలీబాల్ క్రీడాలను ప్రారంభించిన : సర్పంచ్

మండల పరిధిలోని గంగాపూర్‌లో శనివారం నిర్వహించిన వాలీబాల్ పోటీలను సర్పంచ్ పన్యాల లింగారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో దాగి ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీయడానికి టోర్నమెంట్‌లు ఎంతో మేలు చేస్తాయన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. గ్రామ అభివృద్ధిలో యువకులు భాగస్వాములు కావాలన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామస్వామి, యూత్ సభ్యులు పన్యాల వెంకటరెడ్డి, కొత్తపల్లి రాజు, ఎర్ర సతీష్, చింతల సాగర్, పన్యాల ప్రవీణ్‌రెడ్డి, యువకులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గోపాల్‌గౌడ్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి14 ప్రభాతవార్త:**

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టు గోపాల్‌గౌడ్ నియమితులయ్యారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా పఠాన్‌చెరువులోని జీఎంఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జాతీయ స్థాయి ప్లీనరీ సమావేశాల్లో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్‌గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలోనూ జర్నలిస్టులు నిర్బంధాలు ఎదుర్కున్నారని తెలిపారు. త్యాగాలకు, జైలు జీవితాలకకు సిద్ధపడ్డవారే జర్నలిస్టు వృత్తిని ఎంపిక చేసుకున్నారని తెలిపారు. నేడు జర్నలిజం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని మనుగడ సాగిస్తుం దన్నారు. ధార్మిక, జాతి, భాషా, ప్రాంతం ఆధారంగా దేశాన్ని విడదీసేం దుకు కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల హక్కులను ఒక్కొక్కటిగా కాలరాస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మరేగొంతు వినబడకుండా మోదీ సర్కార్ కఠి నంగా వ్యవహరిస్తుందన్నారు. కార్పోరేట్ వ్యవస్థలో చిక్కిన మీడియాను విశ్వసనీయతను కోల్పోతుందన్నారు. జరనలిస్టులకు వేతన బోర్డు, జాతీయ స్థాయిలో చట్టాలు అవసరమన్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ఐజేయూ జాతీయ అధ్యక్షులు వినోద్ కోహ్లీ, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ టీయూడబ్ల్యూజే (హెచ్143) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్, ఐజేయూ జాతీయ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విష్ణువర్ధన్‌రెడ్డి, యాదగిరిగౌడ్, మెదక్ జిల్లా నాయకులు సురేందర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎం తండాలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**కొత్తూర్, జనవరి 14, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలంలోని వైఎం తండాలో స్వర్గీయ లక్ష్మణ్ నాయక్ జ్ఞాపకా ర్థం ఆయన అన్న కుమారులు గోవింద్‌నాయక్, శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి క్రీడా పోటీలను తరచూ నిర్వహించడం వల్ల యువతకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. ప్రతి ఒక్కరి యువకులు క్రీడాలను ఆస్వాదించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, సీనియర్ కా ంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ లైబ్రరీ చైర్మెన్ ఆగిరి రవికుమార్‌గుప్తా, సిద్ధాపూర్ ప్రభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపాల్ నాయక్, రాంచెందర్‌నాయక్, శ్రీనునాయక్, నందిగామ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమారస్వామిగౌడ్, చంద్రపాల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ అంజి యాదవ్, సాలయ్య, శ్రీశైలం, ఆశోక్, శివ, ఆంజనేయులు, రాణాప్రతాప్, శేఖర్, రాజు తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కొడంగల్,జనవరి 14ప్రభాతవార్త**

సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా..సరదాలు తెచ్చిందే తుమ్మెదా...అంటు గ్రామాల్లోని ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారు.3 రోజుల పాటు నిర్వహించుకునే సంక్రాంతి పండుగ మొదటిరోజు బోగి పర్వదినం సందర్భంగా శనివారం మహిళలు,యువకులు మంగళ వారం ఉదయం వేళల్లో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సాంప్రదాయబద్దంగా ఇళ్ళముందు రంగురంగుల ముగ్గులతో అలంకరించారు.ఇళ్ళముందు వేసిన రంగురంగుల ముగ్గులతో అలరించారు.

